మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 24 మార్చి 2024 పేజీలు 8



- ప్రచారంలో వెనుకబడ్డ బిఆర్‌యస్ అభ్యర్థి
- సైలెంట్‌గా సీనియర్లు
- పార్లమెంట్ ఎన్నికల్లో కనిపించని హడావిడి

# కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల దూకుడు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచారంలో మునిగారు. ముఖ్యంగా కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, బిజెపి అభ్యర్థి డికె అరుణలు ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చావుదెబ్బ తిన్న బిఆర్‌యస్ తన అభ్యర్థిని ప్రకటించినప్పటికిని ఇప్పటి వరకు ప్రచారంలో ఎక్కడ కూడా ఆయన హడావిడి కనిపించలేదు. సిట్టింగ్ ఎంపి అయిన మన్నె శ్రీనివాస్ రెడ్డిని మరో సారి బిఆర్‌యస్ పార్టీ అవకాశం కల్పించింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపునకు విశేషంగా కృషి చేసిన ఆయన సోదరుని కుమారుడు మన్నె జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడమే కాకుండా మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ స్థానానికి పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో సిట్టింగ్ ఎంపి సీరియస్‌గా ఎన్నికల్లో పోటీచేస్తున్నారా? లేక అభ్యర్థులు ఎవరు ముందుకు రాకపోవడంతో టిఆర్‌యస్ పార్టీ బలవంతంపై రంగంలో నిలిచారా? అనే గుసగుసలు వినపిస్తున్నాయి. ఈయన వెంట కనీసం పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కూడా సైలెంట్‌గా ఉండిపోవడంతో బిఆర్‌యస్ పార్టీలు పార్లమెంట్ ఎన్నికల సందడి కరువైంది. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కూడా అడపా దడప చుట్టపు చూపుగా వస్తున్నాడే తప్ప పార్టీ అభ్యర్థి గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడం లేదు అనే విమర్శలు ఉన్నాయి.

గత ఎన్నికల్లో అన్ని తానై ఉండి అప్పటి టిఆర్‌యస్ ఎమ్మెల్యేలను సమన్వయం చేస్తూ 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో టిఆర్‌యస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపునకు కృషి చేశారు. అయితే ప్రస్తుతం జరుగబోయే ఎన్నికల్లో శ్రీనివాస్ గౌడ్ పాత్ర అంతంత మాత్రంగానే ఉండడంతో పార్టీ శ్రేణుల్లో అయోమయ పరిస్థితి నెలకొంది. మరో ప్రక్క అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపి అభ్యర్థి డా॥ చల్లా వంశీచంద్‌రెడ్డి అభ్యర్థిత్వం ఖరారు కాకముందే మూడు నెలల నుండి ప్రజల్లో ఉన్నారు. న్యాయ యాత్ర పేరుట అన్ని నియోజకవర్గాల్లో పాదయాత్ర నిర్వహించి ఎమ్మెల్యేలకు, నాయకుల సహకారం పొందారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ ప్రముఖులు అందరు చల్లాకు అండగా నిలువడంతో ఆయన ఎన్నికల ప్రచారంలో దూసుకెల్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను ప్రజల్లోకి తీసుకెల్లి ఓట్లు అడుగుతున్నారు. కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్పాటు కావాలని మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులు సకాలంలో పూర్తి కావాలంటే కాంగ్రెస్ అధికారంలో ఉండాలని ఆయన ప్రజలను కోరుతున్నారు. భారతీయ జనతా పార్టీ

మిగతా 2లో

# ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

## - అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** వేసవి నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాల్లో గ్రామ పంచాయతీల్లో తాగునీటి సమస్యల పరిష్కారం సహా ఇతర అంశాలపై జడ్పీ సీఈవో యాదయ్యతో కలిసి డీఆర్డీవో, డీపీవో శాఖలతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లో తాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో చేతి పంపులు, బోరు బావులకు సంబంధించి ఏవైనా మరమ్మత్తులు చేసేది ఉంటే ఈ నెల 31వ తేదీలోగా వెంటనే పూర్తి చేయాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ప్రజలు తాగునీటి సమస్యల కోసం సంప్రదించేందుకు పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేకాధికారి, ఎంపీడీవో, ఎంపీవో, ఆర్ డబ్ల్యూఎస్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫోన్ నంబర్లు ప్రతి గ్రామపంచాయతీ భవనం ముందు అంటించాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని పలు మండలాల్లో లేబర్ టర్నౌట్ (కూలీల హాజరు) తక్కువగా ఉందని, దాన్ని మెరుగు పరిచే దిశగా సిబ్బంది పని చేయాలని చెప్పారు. ఏపీవోలు

మిగతా 2లో

# నా చివరి శ్వాస పోయేదాకా నేను ప్రజలతోనే ఉంటా

## - దేశ ప్రజలందరూ మోడీ వైపే ఉన్నారు
## - ఎంపీ పోతుగంటి రాములు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** దేశ ప్రజలందరూ మోడీ వైపే ఉన్నారని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు అన్నారు శనివారం అచ్చంపేట పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ రాములు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ భారత ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి నేను పార్టీలో చేరడం జరిగిందని. అదేవిధంగా బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా కేంద్రం హోంశాఖ మంత్రివర్యులు అమిత్షాను కలవడం వారు మాగురించి తెలుసుకొని మొట్టమొదటి లిస్టులోనే మా కుమారుడు భరత్ ప్రసాద్‌ను నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా ఖరారు చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ విజయ సంకల్ప ప్రధాని మోడీ రావడం ఆ సభ దిగ్విజయంగా జరగడం తనకు సంతోషాన్ని కలిగించిందని అన్నారు. అలానే ఇప్పుడు ఈ పార్లమెంట్ ఎన్నికలలో కూడా నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుంటామన్నారు. కేంద్ర నిధులు తీసుకువచ్చి నాగర్కర్నూల్ పార్లమెంటును మరింత అభివృద్ధిగా చేస్తామన్నారు.నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉండి కల్వకుర్తి-నంద్యాల జాతీయ రహదారిని మంజూరు చేయించడం జరిగిందని, అదేవిధంగా జాతీయ రహదారి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. మన ఈ నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానాన్ని బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ ని గెలిపించి మోడీకి బహుమతి గా ఇస్తామన్నారు. కేంద్రంలో బిజెపి ఉండాలి నరేంద్ర మోడీ గారే మూడోసారి భారత

మిగతా 2లో

# అక్రమమని తెలిసిన చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామపంచాయతీ శివారులో గల సింగపూర్ కాలనీ సర్వేనెంబర్ 342, 343, 344, 345, 346 గల 20 ఎకరాల వెంచర్ లో జిపి కి ఇవ్వాల్సిన 10% భూమికి అక్రమ లే అవుట్లు సృష్టించి, ఆక్రమించుకొని విక్రయించారని అధికారులకు తెలిసిన చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆంతర్యం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. 2018 చట్ట ప్రకారం వెంచర్ ఏర్పాటు చేశారా లేదా అనే దానిపై అధికారులు తేల్చాల్సి ఉంది, ఈ అక్రమాలకు అండగా అధికారులే కొమ్ముకాస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి, ఈ విషయంపై ఎంపీ ఓ ను సంప్రదించగా పొంతన లేని సమాధానాలు చెప్తూ దాటవేస్తున్నారు, ఆ వెంచర్ కు సంబంధించిన డాటా ఇప్పుడు ఇస్తా అప్పుడు ఇస్తా అంటూ కాలయాపన చేస్తున్నారు, కల్వకుర్తి మండల పరిధిలో ఉన్న వెంచర్లలో అక్రమ వెంచర్ లని అధికారులకు తెలిసిన చూసి చూడట్లు వివరించడం పలు అనుమానాలకు దారి చేస్తుంది, ఆ వెంచర్ల డాటా అడిగిన గత పాలకులకు సమాచారం ఇస్తూ, నిర్లక్ష్యం చేయడం పట్ల అధికారులే అక్రమాలకు అండగా ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి, ప్రజలు మరోసారి మోసపోకుండా ఉండేందుకు ఉన్నతాధికారులు అక్రమ వెంచర్లపై చిట్టా విప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

# కనీస వేతనం వచ్చేలా పని కల్పించాలి

## -కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**నారాయణపేటటౌన్, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలకు రోజుకు కనీస వేతనం వచ్చేలా పని కల్పించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శనివారం ఆయన మద్దూర్ మండల కేంద్రంలోని నాగిరెడ్డి చెరువులో ఉపాధి హామీ పథకం కింద కొనసాగుతున్న చెరువు పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడి రోజుకు ఎంత కూలీ పడుతుందని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీల మస్టర్ ను చూశారు. కూలీలకు కనీస వేతనం వచ్చేలా పనులు చేయించాలని టి ఏ భానుప్రియ ను ఆదేశించారు. చెరువు కూడికతీత పనులు ఎన్ని రోజుల నుంచి కొనసాగుతున్నాయని ఆయన ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ నిడ్జి%శీ%త గ్రామ శివారులోనీ ఓ రైతు పొలంలో జరుగుతున్న పాంపొండ్ పనులను పరిశీలించి, అక్కడి సిబ్బందికి తగిన సలహాలు సూచనలు చేశారు. చివరగా కొత్తపల్లి మండలం లింగాల్ చేడ్ ఇసుక రీచ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఆ ఇసుక రీచ్ నుంచి అక్రమ ఇసుక

మిగతా 2లో

## కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల దూకుడు

(మొదటిపేజీ తరువాయి)

విషయానికి వస్తే మొదటి నుండి అభ్యర్థి ఎంపిక వివాదస్పదంగానే మారింది. ఈ పార్టీలో సీనియర్లు అయిన మాజీ ఎంపి ఎపి జితేందర్ రెడ్డి, మాజీ మంత్రి డికె అరుణ, బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్‌లు పార్లమెంట్ టికెట్ ఆశిస్తూ విశ్వ ప్రయత్నాలు చేశారు. చివరికి డికె అరుణకు టికెట్ దక్కడంతో ఆమె మహబూబ్‌నగర్ విడిచి బయటికి వెళ్ళడం లేదు. బిజెపి క్యాడర్, ప్రధాని నరేంద్రమోడీ చరిస్మను నమ్ముకొని ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. టికెట్ రాకపోయేసరికి మాజీ ఎంపి జితేందర్ రెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పార్టీ క్యాడర్‌లో అయోమయం నెలకొంది. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన జితేందర్ రెడ్డి కూడా మహబూబ్‌నగర్ పార్లమెంట్‌లో కీలకనాయకునిగా ఉండడంతో ఎన్నికల్లో రసవత్తరంగా మారాయి. సిఎం ఆదేశాలతో జితేందర్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం స్థానిక నాయకులతో కలిసి ప్రచారంలో నిమగ్నమైయ్యారు. మరో ప్రక్క బిసి నాయకుడైన శాంతి కుమార్‌కు టికెట్ ఇవ్వాలని బిసి సంఘాల వినతిని పట్టించుకోకపోవడంతో బిజెపి పై అంసతృప్తితో ఉన్న బిసి సంఘాల నాయకులు డికె అరుణకు వ్యతిరేకంగానే పనిచేస్తామని బహిరంగానే హెచ్చరిస్తున్నారు. పైగా అభ్యర్థిగా ఎంపికైన తర్వాత ఏనాడు కూడా శాంతికుమార్‌కు కనీసం ఫోన్ కూడా చేయకుండా డికె అరుణ ఒంటెద్దు పోకడలు పోతుందని పార్టీలో కొంత మంది నాయకులు విమర్శిస్తున్నారు. ఏది ఏమైన ఇటు కాంగ్రెస్ అటు బిజెపిలు ఎన్నికల ప్రచారంలో వ్యూహాత్మకంగా ముందుకు పోతున్నాయి.

## నేను ప్రజలతోనే ఉంటా

(మొదటిపేజీ తరువాయి)

ప్రధానిగా ఉండాలని భావిస్తున్నామన్నారు. 370 ఆర్టికల్ రద్దు కావడం, త్రిబుల్ తలాక్ ఆమోదించడం, రామమందిర నిర్మాణం పూర్తి కావడం, భారతదేశాన్ని అభివృద్ధి పతంలో ముందుకు తీసుకువెళుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం వైపే ప్రజలు మొగ్గ చూపుతున్నారని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల బరిలో ఉన్న బిజెపి తరపున బరిలో ఉన్న మా కుమారుడు భరత్ ప్రసాద్ కి ఓటేసి గెలిపించి నాగర్కర్నూల్ అభివృద్ధికి మీరు సైతం తోడ్పాటు అందించాలని జిల్లా ప్రజలను కోరారు. నాగర్కర్నూల్ అచ్చంపేట నియోజకవర్గం నుండి నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపులో కీలక పాత్ర పోషించి లక్ష ఓట్ల మెజారిటీతో భాగస్వామ్యం కావాలన్నారు. అదేవిధంగా నా ఊపిరి ఉన్నంతవరకు నేను ప్రజలతోనే ఉంటా ప్రజల కోసమే ఉంటా ఈ సమావేశంలో అచ్చంపేట జిల్లా కార్యదర్శి శీను నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు మంగ్య నాయక్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు జానకి, బల్మూరు మండల అధ్యక్షులు పెద్దయ్య, సీనియర్ నాయకులు నాగయ్య గౌడ్, వెంకటయ్య, బీజేవైఎం నాయకులు బాలస్వామి, యాదగిరి, విట్టల్, రామాచారి, బిజెపి జిల్లా మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇతర సిబ్బందితో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించి లేబర్ టర్నౌట్ పెంచే విధంగా పని చేయాలని చెప్పారు. వేసవి నేపథ్యంలో ప్రతి రోజు ఉదయం 7:30 గంటల కల్లా కూలీలు పనికి వచ్చి 11:30 గంటల కల్లా ముగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పని ప్రదేశంలో కూలీలకు కనీస సౌకర్యాలు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, అదనపు డీఆర్డీవో నాగేంద్ర, డీపీవో రమణ మూర్తి, డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం వచ్చేలా పని కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

రవాణా జరుగుతుందని ఫిర్యాదులు వచ్చాయని, అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని తహాసిల్దార్ అనిల్ ను ఆదేశించారు. ఆ ఇసుక రీచ్ వద్ద నిర్మించే చెక్ డ్యాం పనుల గురించి సంబంధిత అధికారితో చర్చించారు. మూడు నెలల్లో చెక్ డ్యాం నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారికి సూచించారు. ఇసుక రీచ్ నుంచి ట్రాక్టర్ల ద్వారా వెళ్లే ఇసుక తరలింపు ప్రక్రియను కలెక్టర్ అర కిలోమీటర్ కాలినడకన వెళ్లి మరీ ప్రత్యక్షంగా పరిశీలించారు. రీచ్ నుంచి అనుమతి లేకుండా ఒక్క ట్రాక్టర్ ఇసుక కూడా బయటికి వెళ్లకుండా నిఘా పెట్టాలని ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో మద్దూరు ఎంపీడీవో జయ రాములు, ఏపీవో సిద్దేశ్వర్, ఈసీ రవికుమార్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ అనాధ ఆశ్రమంలో బాలనగర్ జడ్పిటిసి కళ్యాణి జన్మదిన వేడుకలు

**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ సోషల్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, బాలనగర్ జెడ్పిటిసి జే కళ్యాణి లక్ష్మణ్ నాయక్ జన్మదిన వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ సొసైటీ అనాధ



ఆశ్రమంలో శనివారం గిరిజన విద్యార్థి సేవా సంఘం ఆధ్వర్యంలో కేకు కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు రవి రాథోడ్ చందర్ నరేష్ నాయక్ మోహన్ నాయక్ పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణకు అవగాహనే ముఖ్యం - జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్




**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** మార్చి 24 ప్రపంచ క్షయనివారణ దినోత్సవం సందర్భంగా శనివారంప్రపంచ టీబీ నియంత్రణా కార్యక్రమం పై జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. బిఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లడుతూ భారత ప్రభుత్వం 2025 నాటికి మన దేశాన్ని క్షయ రహిత దేశంగా మార్చడానికి లక్ష్యంగా పెట్టుకున్నాదని, మన ప్రాంతంలో క్షయ లక్షణాలు ఎవరికైనా ఉంటే వారికి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాలని సూచించారు. క్షయ వ్యాధికి అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత పరీక్షలూ, నాణ్యమైన మందులు అందుబాటులో ఉన్నాయని సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా మాత్రమే క్షయ ని నియంత్రించడం వీలవుతుందన్నారు. లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులు సిబ్బంది బాధ్యత తీసుకుంటేనే క్షయ నియంత్రణ సాధ్యమవుతుందని జిల్లాలోని సాధారణ ప్రజలకు క్షయవ్యాది అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులకు ప్రపంచ క్షయ నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఇంఛార్జి డి.ఎమ్.ఎచ్.ఓ. డా. రవికుమార్ వివరించడం జరిగింది. ముఖ్యంగా రెండు వారాలకు మించి ఎడతెరపి లేని దగ్గు,సాయంత్రం వేళ జ్వరం రావడం, చెమటలు పట్టడం,ఆకలి లేకపోవడం,తేమాడలో రక్తం పడటం, బరువు తగ్గిపోవటం,ఛాతీలో నొప్పి లాంటివి ప్రధానమైన లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి తేమాడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కారం - ప్రిన్సిపాల్ జిల్లా సెషన్స్ జడ్జి మహ్మద్ అబ్దుల్ రఫీ



**నారాయణపేట టౌన్,మేజర్ న్యూస్:** లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకోవచ్చని ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో నిర్వహించిన కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ ఈ నెలలో నిర్వహించిన లోక్ అదాలత్ ద్వారా 3438 కేసులు పరిష్కారమయ్యాయి అని తెలిపారు. కృష్ణ మండలంలో 481 కేసులు డిస్పోజల్ అయినందున ఎస్సై నవీద్ ను అభినందించారు. అందరూ ఎస్సైలతో చార్జిషీట్ పెండింగ్ గురించి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులు క్లియర్ చేసుకోవాలని జడ్జి ఆదేశించారు. ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కేసులపై జడ్జి సమీక్షించారు. వారంట్లు పెరుగుతూ ఉన్నాయని అన్నారు. అలాగే ఫోక్సు కేసులపై సమీక్షించారు. మే 11 జరిగే లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. 5500 కేసులు టార్గెట్ గా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా నర్వ పోలీస్ స్టేషన్ను అభినందించారు. అలాగే ఆన్లైన్ ట్రెండింగ్, యాక్సిడెంట్ కేసులపై న్యాయమూర్తి సమీక్షించారు. ఫిబ్రవరి, 29 2024 పెండింగ్ క్రిమినల్ కేసులపై సమీక్షించారు. యు టి పిఎస్ ల పై సమీక్షించారు. అలాగే కోర్టు మరమ్మతులు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ , జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జకియా సుల్తానా, జూనియర్ సివిల్ జడ్జి కోస్గి శ్రీమతి ఫార్ హిన్ బేగం,పి. పి. బలప్ప, ఆర్డీవో, డిఎస్పి, సిఐ,ఎస్ఐ, ఎక్సైజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో డి.యస్.పి నాగర్ కర్నూల్ అధ్వర్యంలో భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ

### - నాగర్‌కర్నూల్‌టౌన్‌లో జరిగిన ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్




**నాగర్‌కర్నూలు, మేజర్‌న్యూస్:** తెలంగాణలో 2024 పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చింది, ఎలక్షన్ కోడ్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా, ప్రజలు అందరూ ఓటింగ్‌లో పాల్గొనే విధంగా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు మేము ఉన్నాము అని సెంట్రల్ బలగాలతో నాగర్ కర్నూల్ పట్టణంలో లో నాగర్ కర్నూల్ జిల్లా %ఙూ% శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో శనివారంపోలీస్ భారీ ఫ్లాగ్ మార్చ్ నీ నిర్వహించడం జరిగింది ,ఈ మార్చ్ లో ముఖ్య అతిగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ గారు పాల్గొన్నారు,అలాగే నాగర్ కర్నూల్ %ూణఙూ% ఎస్పి సిహెచ్ రామేశ్వర్, నాగర్ కర్నూల్ %ఙూ% శ్రీనివాస్, నాగర్ కర్నూల్ సిఐ కనకయ్య తో పాటు నాగర్ కర్నూల్ సర్కిల్ కి చెందిన ఎస్ఐలు ,అలాగే కేంద్ర బలగాలు మరియు పోలీస్ సిబ్బంది దాదాపుగా 200 మంది పాల్గొనీ ఈ ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు.

## బండర్ పల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వెండి కవచానికి విరాళం



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గంలోని చిన్న చింతకుంట మండల పరిధిలోని బండర్ పల్లి గ్రామంలోని ఊక చెట్టు వాగు సమీపంలో గల శ్రీ లక్ష్మి పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయంలోని శ్రీవారికి వెండి కవచం నిమిత్తం దేవరకద్ర మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామం వాస్తవ్యులైన కీర్తి శేషులు అప్పన్న ఆంజనేయులు గౌడ్ గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ధర్మపత్ని లక్ష్మమ్మ కుమారుడు వీరేశం గౌడ్ దంపతులు. 18 తులాల వెండిని ఆలయ అర్చకులకు సమర్పించారు. భువనగిరి గ్రామ వాస్తవ్యులైన సావిత్రమ్మ 10 గ్రాముల వెండిని ఆలయ అర్చకులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వైష్ణవ వెంకటేశ్వర్లు, వైష్ణవ ఉదయ భాస్కరాచార్యులు, వెంకటా చారిలు .తదితరులు పాల్గొన్నారు.

## అంజమ్మ తండాలో భక్తిశ్రద్ధలతో హెూమాలు



### - ఉత్సవాలను జయప్రదం చేయండి - జెడ్పిటిసి మోహన్ నాయక్

**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల పరిధిలోని సింగమ్మగూడ గ్రామ పంచాయతీలో గల అంజమ్మ గడ్డ తండాలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని.. జెడ్పిటిసి సభ్యులు కాట్రావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఆలయ ఆవరణలో పలు పూజా కార్యక్రమాలు కొనసాగాయి. ఆదివారం స్వామివారి ఉత్సవ కార్యక్రమాలు కొనసాగా ఉన్నాయని, ఈ ఉత్సవ వేడుకలకు పలువురు ప్రజా ప్రతినిధులు, హాలో గిరిజన మహిళలు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతున్నట్లు జెడ్పిటిసి సభ్యులు మోహన్ నాయక్ తెలిపారు. ప్రతి ఒక్కరు పాల్గొని ఈ తృతీయ వార్షికోత్సవ ఉత్సవాలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా మోహన్ నాయక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నేడు జరిగే బీడీ కార్మికుల సభను విజయవంతం చేద్దాం

### - టిఎఫ్‌టియు. జిల్లా ప్రధానకార్యదర్శి డా. పి యాదగిరి

**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** బీడీ కార్మికుల సమస్యల ను పరిష్కరించాలంటూ ఆదివారం మండల కేంద్రంలోని సంత బజారులో నిర్వహించే బీడీ కార్మికుల సభకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టి ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి పి యాదగిరి కోరారు. ఈ బీడీ కార్మికుల సభకు టి ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎం ఖలీల్, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం .బి ఎల్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు %ా% సిద్ధి రాములు, కే ఎన్ పి ఎస్ జాతీయ కన్వనర్ బండారి లక్ష్మయ్య , రాజ్యాంగ పరిరక్షణ కమిటీ జిల్లా కన్వీనర్ ఎం.డీ. హనీఫ్, టిఎఫ్ టి యు.జిల్లా అధ్యక్షులు %ా%. విజయ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని ఆయన తెలిపారు. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి బీడీ కూలీ పెంచాలని ఒప్పదం ఈ నెల 31తో ముగుస్తుంది.బీడీ కూలీ ఏప్రిల్ 1నుండి కొత్త కూలీ ఇవ్వాలి. పి.ఎఫ్.లో యజమాని వాట వెయ్యాలి, పి ఎఫ్ లో ఉన్న సమస్యలను యజమాన్యాలే పరిష్కారం చేయాలి, గ్రాటివిటీ చట్టప్రకారం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.బీడీ కార్మికుల సభను కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## గ్రామంలో త్రాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు సమీక్ష



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నవాబ్‌పేట గ్రామపంచాయతీ పరిధిలో వేసవికాలం కారణంగా గ్రామంలో నీటిసమస్యల విషయమై నవాబ్ పేట గ్రామపంచాయతీ భవనంలో తాజా మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్ వార్డు సభ్యులు కొల్లి నర్సింహులు చిర్ప సత్యం నర్సింహులు కొట్ల రాజేష్ శ్రీనివాస్ వెంకటయ్య పంచాయతీ కార్యదర్శి నరేష్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది ఆద్వర్యంలో చర్చించి గ్రామంలో నీటి ఎద్దడి ఎందుకు వస్తుంది దాన్ని ఏ రకంగా అధిగమించాలని ప్రణాళిక ప్రకారం రేపటినుండి నవాపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సింగిల్ ఫేస్ మోటార్లన్నీ బాగు చేయాలని ట్యాంకుల ద్వారా వచ్చే నీటిని గ్రామంలో అన్ని వీధులకు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని చర్చించారు.

## స్వచ్ సర్వేక్షన్ నిర్వహణ



**మహబూబ్‌నగర్ మే జర్‌న్యూస్:** మహ బూబ్‌నగర్ మున్సి పాలిటీ, స్వచ్ఛ సర్వేక్షణ్ 2024లో భాగంగా శనివారం అంబేద్కర్ చౌరస్తాలో డా:బిఆర్ అంబేద్కర్, మరియు విగ్రహాల శుద్ధి కార్యక్రమం కమి షనర్ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.వివిధ వార్డుల్లోని స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను శు భ్రపరిచే కార్యక్రమంలో పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలుగుబంటి దాడి



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** క్రైమ్ అమ్రాబాద్ మండలం దోమల పెంటలో నిన్న రాత్రి సుమారు 9:30 గంటల ప్రాంతంలో ఒక ఎలుగుబంటి దోమల పెంట గ్రామంలో గల జెపి కంపెనీలో ఎలక్ట్రికల్ వైన్డర్‌గా పనిచేస్తున్న శత్రుఘ్న లాల్ చంద్ %ా/శీ% ఫిరన్లాల్ చంద్ అనే వ్యక్తిని ఎలుగుబంటి గాయపరిచింది, అది గమనించిన కొందరు వ్యక్తులు బులోరో వాహనంతో వెలుగుబంటిని తరలించారు సదరు గాయపడిన వ్యక్తిని జేపీ కంపెనీ యందుగల డిస్పెన్సరీ హాస్పిటల్లో చికిత్స జరిపి మెరుగైన చికిత్స గురించి సున్నిపెంట పంపించడం జరిగింది, డాక్టర్ సలహా మేరకు సదరు గాయపడిన వ్యక్తికి చికిత్స జరిపి విశ్రాంతి తీసుకోమని చెప్పినారు. ఈరోజు ఒకసారి స్కానింగ్ చేసి ఇంకా ఏమైనా అదనపు చికిత్సఅవసరమైతే, చికిత్స చేద్దామని తెలిపినారు.

## కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తా

### - కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గద్దె గూడెం నవీన్ కుమార్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గద్దె గూడెం నవీన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరించడం చూసి నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా చేరడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో యువ నాయకులకు గుర్తింపు ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించడానికి తమ వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలి : ఎస్పై జగన్మోహన్



**లింగాల, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వాటిని అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఎస్పై జగన్మోహన్ అన్నారు. శనివారం ఎస్పై జగన్మోహన్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ వెహికల్స్ చెకింగ్ చేపడుతున్నట్లు తెలిపారు. వాహనదారులు హెల్మెట్ లైసెన్సు, ఇన్సూరెన్స్, ఫుల్ నెంబర్ ప్లేట్లు కలిగి ఉండాలని సూచించారు. వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకొని పాటిస్తే అప్పుడు ఎటువంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. నిబంధన ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని భారీ ఎత్తున జరిమానాలు కట్టాల్సి ఉంటుందన్నారు. ఏ ఏ తప్పుకు ఎంత జరిమానా పడుతుందో తెలుసుకుంటే ఆ తప్పు చేయకుండా ఉండవచ్చునని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే వెయ్యి రూపాయలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ.500 జరిమాన పడుతుందన్నారు. ఓవర్ స్పీడ్ తో వాహనం నడిపితే రు. వెయ్యి నుండి 20వేల వరకు, అల్కహాల్ తాగి వాహనం నడిపితే 10వేలు జరిమానా చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. లైసెన్స్ రూల్స్ బ్రేక్ చేస్తే ఏకంగా రు. 25 వేల నుండి లక్ష రూపాయల వరకు జరిమానా పడుతుందన్నారు. కమర్షియల్ వాహనాలు ఓవర్ లోడింగ్ కు 2వేల నుండి 20వేల వరకు జరిమానా పడుతుందన్నారు. ప్యాసింజర్ వెహికల్స్ ఓవర్ లోడింగ్ అయితే అదనంగా ఉన్న ఒక్కొక్కరికి వెయ్యి చొప్పున జరిమానా చెల్లించుకోవాలి. కారులో సీటు బెల్టు పెట్టుకోకపోతే వేయి రూపాయలు ఫైన్, బైక్, స్కూటర్ మీద ఇద్దరి కన్నా ఎక్కువ మంది వెళితే రు. 1200లతో పాటు మూడు నెలల పాటు లైసెన్సు రద్దు చేయబడుతుందన్నారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే దు. 100 జరిమానా, మూడు నెలల పాటు లైసెన్సు రద్దు చేసే ఛాన్స్ ఉందని, వాహనం రిజిస్ట్రేషన్ రద్దు కావచ్చు అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించకుండా తగు జాగ్రత్తలు పాటించడం వల్ల రోడ్డు ప్రమాదం నివారించవచ్చునని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించి సురక్షితంగా ప్రయాణం సాగించాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చాలన్లలను క్లియర్ చేసుకోవడం మంచిదని సూచించారు.

## ఉమ్మడి పాలమూరు జిల్లాలో బీజేపీ బీఆరెస్ పార్టీలను ప్రజలు సమాధి చేస్తారు

### - టీపీసీసీ కో ఆర్డినేటర్ దారా భాస్కర్



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** గత పది సంవత్సరాలుగా దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపాలించిన పార్టీలు బీజేపీ బీఆరెస్ పార్టీలు కులం, మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషం నిప్పి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నవి అలాంటి పార్టీలను ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ప్రజలు సమాధి చేస్తారు. అదే విదంగా ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజా ధనాన్ని కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ కాంగ్రెస్ పార్టీ అకౌంట్స్ ని ఫ్రిజ్ చేసిన మోడీ ప్రభుత్వాన్ని దేశ ప్రజలు ఫ్రిజ్ చేస్తారు. తెలంగాణ సెంటిమెంట్ తో అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ప్రభుత్వం మొట్టమొదట దళితులను మోసం చేసింది. ఏకంగా డా. బిఆర్ అంబెద్కర్ రాసిన రాజ్యాంగాన్నే మారుస్తాం అంటూ బీజేపీ పార్టీ కి సపోర్ట్ చేస్తూ ముఖ్యమంత్రి హోదాలో దళితులకు రాజ్యాంగాని ఏం సంబంధం అంటూ యావత్ దళిత సమాజాన్ని కించపరిచారు. కెసిఆర్ ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా భూ కబ్జాదారులను, అవినీతిపరులను, కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తూ పేద ప్రజలకు తీరాని అన్యాయానికి గురిచేసారు. ఇలాంటి ఆ రెండు పార్టీలు ఒక్కటే అని గుర్తించిన తెలంగాణ ప్రజలు ఇటీవల 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రెండు పార్టీలను తగిన బుద్ది చెప్పారు. అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులైనా డాక్టర్ మల్లురవి, డాక్టర్ వంశీచంద్ రెడ్డిలను గెలిపించి ఆ పార్టీలను పాలమూరు ప్రజలు సమాధి చేస్తారు.

## సాగునీటి ఎద్దడి వల్ల వేసవిలో ఏ పంటలు వేసుకోకపోవడమే మంచిది : ఏవో నాగార్జున రెడ్డి





**లింగాల, మేజర్‌న్యూస్:** సాగునీటి ఎద్దడి వల్ల ఈ వేసవి కాలంలో ఏ పంటలు వేసుకోకపోవడమే మంచిదని మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి రైతులకు సూచించారు. శనివారం కొత్త కుంటపల్లి శివారులో యాసంగి పంటల సాగులో నీటి ఎద్దడితో ఎండిపోయిన వరి పొలాలను అదేవిధంగా మగ్దూంపూర్ శివారులో నీరు లేక వాడిపోతున్న మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఈ యాసంగి లో 2680 ఎకరాల్లో వరి సాగులో ఉన్నదని తెలిపారు. ప్రస్తుతం వరి పంట గింజలు ఏర్పడే దశలో ఉన్నదని తెలిపారు. పోయిన వాన కాలంలో వర్షాలు తక్కువగా పడడం వల్ల భూగర్భ జలాలు తగ్గడం మూలంగా బోర్లు కూడా ఎండిపోతున్నాయని వెల్లడించారు. ఆశించినంత సాగునీరు అందకపోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని దీనివలన పంటల దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. భూగర్భ జల వనరులు అడుగంటి పోయాయని, ఆశించిన స్థాయిలో సాగునీరు సమృద్ధిగా లేనందుల ఈ వేసవికాలంలో రైతులు పంటలు వేసుకుని నష్టపోవడం కన్నా వేసుకోకపోవడమే మంచిదని అన్నారు.

## అభివృద్ధి పట్ల జాప్యం చేయరాదు : ఎంపీడీవో వెంకట్ రాములు





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** గ్రామా లలో అభివృద్ధి పట్ల జాప్యం చేయరాదని ఎంపీడీవో వెంకట్ రాములు అన్నారు. శనివారం మండలపరిధిలోని తాండ్ర గ్రామపంచాయతీని ఆకస్మికంగా తనిఖీచేసి గ్రామపంచాయతీ నిర్వహిస్తున్న టువంటి త్రాగునీటి రిజిస్టర్ల నిర్వహణను పరిశీలిం చారు, అదేవిధంగా ఇంటి పనులు వసూళ్లు, శానిటేషన్, నర్సరీలో మొక్కల పెంపకం, ఉపాధి హామీ కూలీలు, పలు అంశాలపై చర్చించారు, స్థానిక పాఠశాలను, అంగన్వాడి సెంటర్‌ను సందర్శించి పనితీరును తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం చేయరాదని సూచించారు, రానున్న వేసవికాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, దోమలు, ఈగల బెడద రాకుండా ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని తెలిపారు, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు, వడదెబ్బ తగలకుండా ఉపాధి హామీ కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, ఇంటి పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం చేరదని, పూర్తిస్థాయిలో వసూలు చేయాలని ఆదేశించారు, స్పెషల్ ఆఫీసర్‌ల సూచనలతో గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా చూడాలని పేర్కొన్నారు, ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి మల్లేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సర్దార్ షహీద్ భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** బ్రిటిష్ వలస వాదుల గుండెల్లో సింహస్వప్నం, స్వాతంత్ర సంగ్రామ దిశను మార్చిన యువకిశోరం సర్దార్ షహీద్ భగత్‌సింగ్ 93వ వర్ధంతి వేడుకలు మార్చాల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం యువజన సంఘం నాయకులు రామకృష్ణ మాట్లాడుతూ భారత జాతీయ ఉద్యమంలో పాల్గొని కేవలం 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప దేశభక్తుడు భగత్‌సింగ్, ఆయన సహచరులు రాజగురు, సుఖదేవ్, అన్నారు, భగత్ సింగ్ ఆర్థిక సమానత్వమే కాకుండా సామాజిక అసమానత్వానికి మూలమైన కులవ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించాడని పేర్కొన్నారు, భగత్‌సింగ్ అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం నేడు యువతపై ఉందని సూచించారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు, గ్రామ యువజన సంఘం నాయకులలు ఖాజా పాషా, కే, పరమేష్, శరత్ ,సామేలు, జి, శ్రీను, నాయకులు బాలయ్య, భాస్కర్ రెడ్డి, రామ్ రెడ్డి, లక్ష్మయ్య గౌడ్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన కల్వకుర్తి నాయకులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో శనివారం కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, శంకర్ నాయక్, తలసాని పాండురంగా రెడ్డి, ముత్యాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. రైతు బంధు, పాల బిల్లులు సకాలం లో రావడంలేదని ముఖ్యమంత్రితో విన్నవించారు, పాడి రైతులకు 4 రూపాయ ల ప్రోత్సాహకం త్వరగా అందించాలని సీఎం కోరినట్లు వారు తెలిపారు.

## ఎంపీ అభ్యర్థి మల్లు రవికి ఘన సన్మానం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి, టిపిసిసి ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లు రవి శనివారం హైదరాబాదులోని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసానికి రావడంతో ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు, అదేవిధంగా అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణను శాలువతో సత్కరించారు, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు, సమన్వయంతో కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## నాగర్‌కర్నూల్ పార్లమెంటుపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖయం

### - కాంగ్రెస్ యువ నాయకులు కాడారి శ్రీకాంత్ యాదవ్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెంటుపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖయమని కాంగ్రెస్ యువ నాయకులు కాడారి శ్రీకాంత్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంటుకు డాక్టర్ మల్లు రవిని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## విద్యార్థులు లక్ష్యసాధనలో ఇష్టంతో చదివి సమాజాభివృద్ధికి తోడ్పడాలి

### - రిటైర్డ్ ఆర్‌జెడి డాక్టర్ ఏ శ్రీరాములు అలరించిన సంస్కృతిక నృత్యప్రదర్శనలు







**తెలకపల్లి మేజర్ న్యూస్ :** విద్యార్థులులక్ష్యసాధనలో ఇష్టంగా చదివి తమ కుటుంబాలకు, సమాజాభివృద్ధికి తమ తోడ్పాటును అందించాలని రిటైర్డ్ ఆర్జెడి డాక్టర్ ఏ శ్రీరాములు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శివగంగ ఫంక్షన్ హాల్లో కేకే రెడ్డి పాఠశాల కల్చరల్ ఫేస్ట్ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి పేరిని, కూచిపూడి, జానపద, బంజారా నృత్యాలు అలరించాయి. పాఠశాల అధ్యక్షులు కే లక్ష్మారెడ్డి, కరస్పాండెంట్ కె శ్రీనివాస్ రెడ్డి, సలహాదారులు కే రఘురాంరెడ్డి, ప్రిన్సిపల్స్ డి ప్రభాకర్, బాలు, ఉపాధ్యాయులు పాషా, కిషోర్ అనిత, విష్ణు, స్వరూప, భాగ్యలక్ష్మి షైనీ రాజ్ విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వృద్ధులు సంచార వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి : జిల్లా కార్యదర్శి సి రమేష్ రెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** వృద్ధులు సంచార వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి సి రమేష్ రెడ్డి అన్నారు. శనివారం రెడ్ క్రాస్ సొసైటీ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా వృద్ధులకు ఉచిత సంచర వాహన వైద్య సేవలను మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామములో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటీస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో వృద్ధులకు ఇంటివద్దనే ఉచిత వైద్య సేవలందించేందుకు ఈ రెడ్ క్రాస్ సంచార వైద్య సేవలు అందించడం జరుగుతుదని, ప్రతి నెల మీ గ్రామనికి వస్తూక్యాంపు నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడ మందులు ఉచితంగా అందించనున్నట్లు వారు తెలిపారు. ఈ రెడ్ క్రాస్ సొసైటి సంచార వైద్య శిబిరంలో 60 సంవత్సరాల పైబడిన 94 మంది వృద్ధులకు పరీక్షలు నిర్వహించి హైపర్ టెన్షన్, డయాబెటిక్, మల్టీ విటమిన్, కాల్షియం టానిక్, కంటి చుక్కల మందులు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సెక్రటరి సి. రమేష్ రెడ్డి తోపాటు జిల్లా యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ డి.కుమార్, ఎమ్.ఎల్.ఎచ్.పిలు, ఏ.ఎన్.ఎమ్ శారద ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## టెట్ ఫీజులు తగ్గించాలి

### - ఎబివిపి పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్ - ఒక పేపర్ కురూ 2000 బలవంతపు వసూలు
### - గతంలో రూ 200 మాత్రమే - కాంగ్రెస్ నిరుద్యోగుల పాలిట శాపంగా మారింది



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** అఖిలభారత విద్యార్థి పరిషత్ జిల్లాకేంద్రంలోని స్థానిక ఏబీవీపీ కార్యాలయంలో శనివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఆజిల్లా కన్వీనర్ సతీష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నోటిఫికేషన్ విడుదల చేయడానికి ఏబీవీపీ స్వాగతిస్తుంది. గత ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న నిరుద్యోగులకు తీపి కబురుగా టెట్ నోటిఫికేషన్ భావిస్తున్న నిరుద్యోగ యువతకు, వారిపై పరీక్ష ఫీజుల మోత మోహించడాన్ని ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది, అని అన్నారు. అనేకమంది పేద మధ్యతరగతి గ్రామీణ యువత కోచింగ్ లో చుట్టు తిరిగి ఆర్థికంగా చితికిపోయారు. ఇట్టి నిరుద్యోగులపై గతంలో కంటే 4 రెట్లు అధిక పరీక్ష ఫీజు మోపడం సమంజసం కాదని అన్నారు. పెంచిన పరీక్ష ఫీజులను పునర్ సమీక్షించి ప్రతి నిరుద్యోగి పట్టుకునే విధంగా ఉండేటట్లు చూడాలన్నారు. గతంలో తీసుకున్న ఫీజునే కొనసాగించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల నిరుద్యోగులచే పెద్ద ఎత్తున ఉద్యమించి ఫీజులు తగ్గించేలా ఉద్యమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ, అరవింద్,నాగేష్,వేణు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వ నిరంకుశ ధోరణలకు వ్యతిరేకంగా సిపిఐ, సిపిఎం పార్టీల నిరసన




**గద్వాల మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వామపక్ష పార్టీల పిలుపు మేరకు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వైస్సార్ సర్కిల్ యందు సిపిఐ,సిపిఎంల ఆధ్వర్యంలో బీజేపీ మోడీ వ్యవహారిస్తున్న విధానాలను నిరసిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మోడీ ప్రభుత్వ నిరంకుశ ధోరణలకు వ్యతిరేకంగా సిపిఐ, సిపిఎం పార్టీల నిరసన బీజేపీ ఒకటే దేశం ఒకటే పార్టీ అంటే రాజరికం నియంతృత్వమే వారి లక్ష్యం కేజ్రీవల్, సొరెన్, కవిత ల అరెస్ట్ ఎన్నికల్లో రాజకీయ లబ్దికోసమే బీజేపీ ప్రయత్నం. పన్నులు రేట్లు పెంచి మతము దేశము అంటు సామాన్య ప్రజలను మోసం చేస్తుంన్నది బీజేపీ. ప్రపంచ చరిత్రలో బెదిరింపులతో బాండ్ల పేరుతొ పెద్దకుంబకోణం. పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీవ్ర నిర్బం ధాన్ని ప్రయోగిస్తూ, ప్రజాతంత్ర హక్కులను కాలరాస్తున్నదని సిపిఐ,సిపిఎం జిల్లా కార్యదర్శులు బి ఆంజనే యులు, వెంకటస్వామి లు పేర్కొన్నారు. ఈసందర్బంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు మాట్లాడుతూ. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ నిరంకుశ ధోరణులను అయన తీవ్రంగా ఖండిరచారు. స్వచ్ఛందంగా పనిచేసే సంస్థల్కైన ఈడీ, ఐటీ, సీబీఐలను తమ జేబు సంస్థలుగా బీజేపీ వాడుకుంటున్నదని బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో చట్ట ఉల్లంఘనలు జరుగుతున్నా పట్టించుకోకుండా, బీజేపీయేతర రాష్ట్రాల్లో మాత్రం కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తున్నది. దీనిలో భాగంగానే ఢల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌తో పాటు, బీఆర్ఎస్ ఎంఎల్సీ కవితలను అరెస్టు చేసింది. మరోవైపు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ బ్యాంక్ అక్కౌంట్లను సీజ్ చేసి ఎన్నికల్లో దెబ్బతీయాలని చూస్తున్నది. ఈ నిరంకుశ విధానాలను తిప్పికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అన్ని రేట్లు పెంచి ప్రభుత్వ సంపాదను గుజరాత్ సంపన్నులకు కట్టబెట్టి వారి ఆదాయాన్ని దేశ ఆదాయంగా అభివృధి గా చూపి ప్రజలను మతం, దేశం, భక్తి, చైనా అంటు మాయమాటలు చెప్పి లూటి చేస్తూ విభజన విద్వేషా రాజకీయాలు చేయడం సహించారానిదని దీన్ని ప్రజలు గమనించి బీజేపీ కి బుద్ధి చెప్పాలన్నారు. ప్రపంచ చరిత్రలో కనీవిని ఎరగని రీతిలో నేడు బీజేపీ మోడీ హయాంలో అవినీతి దోపిడీ కుంభకోణాలు జరిగాయాని దీన్ని ప్రశ్నించకుండా ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలపై దాడులు కుట్రలు కేసులు పెడుతుందాన్నారు, బెదిరించి ఎలక్టరల్ బండ్ల పేరుతో జరిగిన కుంభకోణం సుప్రీం కోర్టు బయటపెట్టిందన్నారు. ఈ నిరసన కార్యక్ర మాల్లో పాల్గొన్నవారు. సీపీఐ మండల నాయకులు మహేష్, ఐఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణ, ఏఐటీయూసీ నాయకులు నగేష్, వెంకట్రాములు మస్తాన్, శంకర్, ఐశఫ్ నాయకులు ప్రవీణ్, నరేష్, హనుమేష్, పర్శ, హమాలీ నాయకులు పాషా, సిపిఎం నాయకులు వి వి నరసింహ, ఉప్పేరు నరసింహ, హమాలీ నాయకులు తదితర నాయకులు ప్రసాద్ పాల్గొన్నారు.

# నేడు కవి సమ్మేళనం

**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రపంచ కవితా దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు జిల్లా కేంద్రం లోని మెట్టుగడ్డ ఇండస్ట్రియల్ ఏరియాలోని సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో సాయంత్రం 3 గంటలకు తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఆసంస్థ జిల్లాఅధ్యక్ష కార్యదర్శులు ఖాజా మైనోద్దీన్, కొప్పోలు యాదయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి వక్త సుభాషిణి, జగపతిరావు హాజరుకానున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని కవులు, కళాకారులు, కవయిత్రులు, కవితా హృదయులు పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు.

# 9 స్టార్ హోటల్‌ను ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల పట్టణం రాఘవేంద్ర కాలనీలో 9 స్టార్ హోటల్ ను ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య వీరికి హోటల్ యజమా నులు అశోక్ నాయక్ పాండు నాయక్‌లు శాలువా తో సత్కరించడం జరిగింది సరితమ్మ మాట్లాడుతూ హోటల్ మంచిగా నడుపుకుంటూ దినదిన అభివృద్ధి చెరిగి మంచి పేరు తెచ్చుకోవాలి పేదవారికి కడుపునిండా అన్నం పెడుతూ వారి దీవెనలు ఎల్లవేళలా నీకు ఉండే విధంగా చూసుకోవాలని భవిష్యత్తులో మంచిగా ఎదగాలి అని చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగేందర్ యాదవ్ ఆనంద్ గౌడ్ జమ్మిచెడు ఆనంద్ మేడం రామకృష్ణ శ్రీనాథ్ రెడ్డి సమీ చిన్ని నాగరాజు పగడాకుల శంకర్ వీరన్న పోతు వీరేష్ మేడం వెంకటేష్ మోహన్ యాదవ్ ప్రకాష్ పాల్గొనడం జరిగింది.

# కేతేపల్లి లో టీబి వ్యాధి పై అవగాహన



**పానగల్ (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని కేతేపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం అని పురస్కరించుకొని ప్రజలకు టిపి వ్యాధిపై అవగాహన కల్పించారు. 2025 నాటికి టీబీ వ్యాధిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని వైద్య సిబ్బంది ప్రజలను కోరారు. రెండు వారాలకు మించి దగ్గు జ్వరం రాత్రిపూట చెమటలు పట్టడం స్వల్ప కాలంలో బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఎవరికైనా ఉన్నచో వైద్యుడి సూచన మేరకు పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలలు మందులు వాడినట్లయితేవ్యాధి పూర్తిగా నయమవు తుందని, నిక్షయ్ పోషణ్ అభియాన్ క్రింద మందులు వాడినని రోజులు పోషక ఆహారం కొరకు నెలకు రూ.500 ఇవ్వడం జరుగుతుందని వివరించారు, కార్యక్రమంలో సూపర్ వైజర్ సుమనశ్రీ, హెల్త్ అసిస్టెంట్స్ రాంచందర్, శ్రీలక్ష్మి, ఆశకార్యకర్తలు, సంధ్య కవిత, ప్రమీల, చినమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గండి ఆంజనేయ స్వామికి కవచం మకర తోరణం వితరణ



**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట మండలం బుద్దారం గండి శ్రీ ఆంజనేయ స్వామికి బుద్ధారం గ్రామానికి చెందిన శ్రీనివాసాచారి లావణ్య దంపతులు ఇత్తడి కవచము మకర తోరణం వితరణ చేశారు గ్రామానికి చెందిన కీర్తిశేషులు యాదగిరి రాములమ్మ జ్ఞాపకార్థం స్వామివారికి వితరణ చేసినట్లు శ్రీనివాస్ ఆచారి తెలిపారు స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ మీ కుటుంబానికి ఉంటాయని పూజారులు ఆశీర్వదించారు ఆభరణాలను కార్యనిర్వహణ అధికారి రామేశ్వర శర్మ కు గ్రామస్తుల సమక్షంలో అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి ఆర్ వెంకటయ్య బిళ్ళ కంటి రాజు హర్య నాయక్ మధుకర్ నాగరాజు ఎల్లా గౌడ్ సాంబయ్య జూనియర్ అసిస్టెంట్ నాగేష్ తదితరులున్నారు.

# ప్రగాఢ సానుభూతి తెలిపిన వైస్ చైర్మన్

**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మున్సిపాలిలోని ఒకటో వార్డులో శనివారం చాకలి సోమన్న అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైస్ చైర్మన్ సుజాత రామకృష్ణారెడ్డి రెండో కౌన్సిలర్ సుజాత నవీన్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .వారి కుటుంబానికి ఓదార్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడు కామ దహనం.. రేపు హోలీ వేడుక...



**నారాయణపేట మేజర్ న్యూస్ :** హోలీ పండగ అంటేనే చిన్న పెద్ద అనే బేధం లేకుండా సంబరాలు జరుపుకుంటారు. అందులో నారాయణపేట యువత మరి ఉత్సాహం తో రెండు రోజులకు ముందుగానే ప్రణాళిక చేసుకుంటారు. హోలీ పండుగ రోజు కు ముందుగా ఒక రోజు ముందు కాముడి దహనం చేస్తారు అందుకు కట్టెలు, కుమ్మరు ల దగ్గర కుండలు, కాముడి దహనానికి కావాల్సిన వన్ని ఏర్పాట్లు చేసుకుంటారు. కామదహనంకు సంబంధం ఏంటి.. భౌతిక కామ వాంఛలన్నీ తగలబెట్టి, ధర్మబద్ధంగా జీవితం గడపాలనే ఉద్దేశ్యంతో కామ దహనం యొక్క పరమార్థం. మన భారతీయ హిందూ సాంప్రదాయ, ఆచార వ్యవహారాలలో పండగలు అనేవి ఆయా పర్వదినానికి సంబంధించిన ఒక ప్రత్యేక తిథి, నక్షత్ర రోజులలో తెలుగు నెలల ఆధారంగా వేడుక జరుపుకోవడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం ఇది పునారావృతం అవుతుంది. ఒక ప్రత్యేకమైన పండుగను అదే ప్రత్యేకమైన రోజునాడు ఎందుకు జరుపు కోవాలి అనేది జ్యోతిష ఆధారంగా తెలుస్తుంది. ప్రస్తుత హోలీ పండగ అనేది ఎప్పుడు, ఏలా జరుపుకోవాలి అనే విషయంలో ధర్మసింధు,నిర్ణయ సింధు మొదలగు ప్రామాణిక గ్రంధాల ఆధారంగా వివరణ పరిశీలించి చూడగా కామదహనం అనేది పాల్గుణ మాస, పౌర్ణిమ రోజు చేయాలని నిర్ణయం చేసారు, అందుకే కాముని పున్నమి అనే పేరు వచ్చింది.

# మాచారంలో ఘనంగా పోషణ పక్షం





**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జడ్చర్ల మండల పరిధిలోని మాచారం గ్రామంలో శనివారం పోషణ పక్షం చివరి రోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణ్ భీ.. పడాయ్ భీ, భేటీ పడావ్, గిరిజన సాంప్రదాయ ఆహార పద్ధతులు, గర్భిణీ ఆహారం, చిన్న పిల్లల వైవిద్యమైన ఆహారం తదితర అంశాలపై చర్చించారు. గర్భిణీగా వున్నప్పటి నుండి ఆకుకూరలు, కూరగాయలు,పాలు, పండ్లు, గుడ్లు, మంచి నీరు,ఐయోడిన్ ఉప్పు లాంటి మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. చిరు ధాన్యాలు తీసుకోవడం వలన పుట్టే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, చిరుధాన్యాలు అన్ని వయసుల వాళ్లు తీసుకోవడం వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చన్నారు. అదే విధంగా అంగన్వాడీకి వచ్చే 3నుండి 6 ఎళ్లలోపు పిల్లలకు ఇచ్చే ప్రీ స్కూల్ విద్య ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. సూపర్ వైజర్ సుగుణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సీడీపీఓ మెహరున్నీసా బేగం, ఎమ్ ఎల్ హెచ్ పిలు మాధురి,దీప్తి, పంచాయతి సెక్రటరి శ్రీశైలం, అంగన్ వాడి టీచర్లు రేణుక, మహేశ్వరి, సత్యమ్మ, సువర్ణ, నాగమణి, వసంత ,చంద్రకళ, విజయలక్ష్మి, వసంత, శ్యామల, వనజ, నిర్మల, విమల, సరోజ. జయమ్మ. అనిత, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

# మోకాళ్ళ నొప్పులతో ఆందోళన వద్దు

## - పెయిన్ కిల్లర్స్‌తో ప్రమాదం - నాలుగవ స్టేజీలో మాత్రమే ఆపరేషన్ అవసరం

## - రోబోటిక్ సర్జరీతో వెంటనే నడవచ్చు - యశోద ఆస్పత్రి సీనియర్ ఆర్థోపెడిక్ డాక్టర్ దాచేపల్లి సునీల్




**పాలమూరు మేజర్ న్యూస్ :** 45 ఏళ్లు దాటిన కొంతమందికి మోకాళ్ళ నొప్పులు రావడం సహజమని మోకాళ్ల నొప్పులు వచ్చిన వారెవరు ఆందోళన, భయం అనుమానాలకు గురి కావాల్సిన అవసరం లేదని హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ సీనియర్ ఆర్థోపెడిక్, రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ కీ హోల్ సర్జన్ డాక్టర్ దాచేపల్లి సునీల్ అన్నారు. శనివారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని హిమాలయ హోటల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మోకాళ్ళ నొప్పులు శాస్త్ర చికిత్సలకు యశోద ఆసుపత్రిలో అందిస్తున్న రోబోటిక్స్ సర్జరీ వైద్య సేవలపై మాట్లాడారు. మోకాళ్ళ నొప్పులతో ఎంతోమంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మొదటి మూడు దశల వరకు ఇంజక్షన్లు మందులతో నయం అయ్యే అవకాశం ఉందని నాలుగవ దశలో మాత్రం తప్పనిసరిగా ఆపరేషన్ చేయాల్సిందేనన్నారు. ఎంత నొప్పులు ఉన్నా రోజువారీ నడక, శారీరక శ్రమ చేయాలని గుర్తు చేశారు. గాంధీ మెడికల్ కాలేజీలో విద్యను అభ్యసించిన తర్వాత పది సంవత్సరాల పైగా లండన్‌లో అత్యధిక పద్ధతుల ద్వారా శిక్షణ పొందిన అనుభవంతో 15 వేల ఇతర ఆపరేషన్లతో పాటు 400 పైగా మోకాళ్ళ నొప్పులకు సర్జరీ చేసిన అనుభవంతో చెబుతున్నానని మోకాళ్ళ ఆపరేషన్ విషయంలో ఎవరు భయపడొద్దన్నారు. మోకాళ్ళ నొప్పులకు ఉదయం రోబోటిక్ సర్జరీ చేశాక సాయంత్రమే నడిపిస్తామన్నారు. పెయిన్ కిల్లర్స్ ఇంజక్షన్లు ఎవరు వాడొద్దన్నారు. మోకాళ్ళ నొప్పులకు నొప్పి గోలీలు వాడితే విషం మింగడంతో సమానం అని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్రమైన మోకాళ్ళ నొప్పులకు ఆపరేషన్ తప్ప వేరే మార్గం లేదని, ఇతర పద్ధతుల్లో నయం చేస్తామని ఎవరైనా చెబితే మోసపోయినట్టేనని గుర్తు చేశారు. యశోద ఆసుపత్రిలో కేవలం ఒకలక్ష 90 వేల రూపాయలతో రోబోటిక్ సర్జరీ చేస్తామన్నారు. ఆరోగ్యశ్రీ,,హెల్త్ కార్డు సేవలు కూడా అందిస్తున్నామని ప్రజలంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యశోద ఆసుపత్రిలో మోకాళ్ళ నొప్పులకు ఆపరేషన్ చేసుకున్న నాగర్కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన లక్ష్మి మాట్లాడుతూ తాను షుగర్ పేషెంట్ నైనప్పటికీ ఒక కాలుకు మోకాళ్ళ నొప్పి ఆపరేషన్ చేయించుకుని ఆరోగ్యంగా ఉన్నానని అన్ని పనులు చేసుకోగలుగుతున్నానని ఇంకో కాలనీ కూడా త్వరలో చేయించుకుంటానని తెలిపారు.

# కిడ్నీ స్టోన్స్ పై అవగాహన కార్యక్రమం



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** నీటితో పోయేది రాయి దాకా తెచ్చుకోవద్దు స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కిడ్నీ స్టోన్స్ పై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తగా హాజరైన డాక్టర్ అమిత్ మన్కల్ కిడ్నీ స్పెషలిస్ట్ మాట్లాడుతూ, కిడ్నీ స్టోన్స్ గా పిలువబడే రీనల్ కాల్కులి నెఫ్రో లుతియాసిస్ యూరో లేతియాసిస్ ఇవన్నీ ఆహారంలో దేహానికి అందిన మినరల్స్, స్టోన్ మూత్రం ద్వారా విసర్జితం కాకుండా ఒకచోట కేంద్రీకృతం కావడం ద్వారా ఏర్పడతాయన్నారు. కాంపౌండ్లను బట్టి వీటిని కాల్షియం స్టోన్స్ ,క్రిస్టిన్ స్టోన్స్ ,యూరిక్ యాసిడ్ స్టోన్స్ ,స్ట్రక్టీవ్ స్టోన్స్ గా వర్గీకరిస్తామన్నారు. ఈ కిడ్నీ స్టోన్స్ రావడానికి గల కారణాలు చూస్తే కొందరిలో ఫ్యామిలీ హెల్త్ హిస్టరీ ,దేహం డిహైడ్రేషన్కు గురి కావడంతో పాటు ప్రోటీన్ ,సోడియం ,షుగర్ మిధిమిరి తీసుకోవడం మన సొంత తప్పిదాల వల్ల కొన్ని రకాల ఆపరేషన్ల సైడ్ ఎఫెక్ట్ కూడా కిడ్నీ రాళ్లు ఏర్పడుతుంటాయి దేహం అధిక బరువు కొన్ని రకాల అనారోగ్యాలు ఆ అనారోగ్యం తగ్గడానికి తీసుకునే మందులు కూడా కిడ్నీలో రాళ్లు ఏర్పడడానికి పరోక్షంగా కారణమవుతుంటాయి. కిడ్నీలో రాయిని బట్టి ఎన్నో ఆధునిక చికిత్స విధానాలు అందుబాటులో ఉన్నాయంటూ మూత్రం పలుచగా ఉన్నప్పుడు మినరల్స్ సాల్ట్స్ అన్ని సులువుగా బయటకు వెళ్లిపోతాయి కానీ మూత్రం చిక్కబడినప్పుడు ఇవి ఒకచోట కేంద్రీకృతం అవుతుంటాయి కాబట్టి దేహం డిహైడ్ కాకుండా తగినంత నీటిని తీసుకోవడం ప్రధానమైన జాగ్రత్త చికిత్స విషయానికి వస్తే రాయి కాంపౌండ్ సైజును బట్టి కరిగించడం శస్త్ర చికిత్స చేసి తొలగించడంతోపాటు లేజర్ కిరణాల ద్వారా రాయిని పలుకులుగా చేయడం అనే నొప్పి లేని పద్ధతులు కూడా పాటిస్తున్నారంటూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు కిడ్నీ స్టోన్స్ గల కారణాలు లక్షణాలు రోగనిర్ధారణ మరియు చికిత్స విధానాలపై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా డాక్టర్ బి దివ్య మన్కల్ మాట్లాడుతూ, మన మూత్రపిండాలు శరీరంలోని వ్యక్తపదార్థాలను బయటకు పంపించడమే కాదు ఎరిత్రో సైటిస్ అనే హార్మోన్ ను విడుదల చేస్తూ రక్తం పరిమాణాన్ని నియంత్రిస్తాయి విటమిన్-డి ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి కాల్షియం ,సోడియం ,పొటాషియం ,ఫాస్ఫరస్ ,మెగ్నీషియం ,యూరిక్ ఆమ్లం వంటి వాటిని సమతులంగా ఉండేలా చూస్తాయి ముఖ్యంగా రక్తాన్ని వడపోసి వ్యర్థాలన్నింటిని నీటితో కలిపి మూత్రం రూపంలో బయటకు పంపించేస్తాయి. కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ, కిడ్నీలో రాళ్లు ఉన్నాయన్న గాని కొందరు రకరకాల ప్రయత్నాలు మొదలుపెడతారు ఆహారంలో మార్పులు చేసుకోవడం అతిగా మంచినీళ్లు తాగడానికి సిద్ధమవడం వంటివి చేస్తుంటారు. కిడ్నీలు శరీరంలో ముఖ్యమైన విధులను నిర్వర్తిస్తాయి కావున వీటి సంరక్షణకు అందరూ తగు జాగ్రత్తలు పాటించడం ఎంతో ఉత్తమమని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ శ్రీపాద గంగాధర్ ,అమీనా ముంతాజ్ జహన్ ,ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ టి. విజయలక్ష్మి ,అకాడమీ కోఆర్డినేటర్ ఆర్ లావణ్య , ఎంతో శాస్త్ర విభాగధిపతి జి స్వాతి ,జంతు శాస్త్ర అధ్యాపకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దొంగలు ఉంటారు జాగ్రత్త: ఎస్సై వెంకటేశ్వర్లు




**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని నేడు జరగబోయే రంగనాయక స్వామి రథోత్సవ కార్యక్రమానికి వచ్చే భక్తులందరికీ జన సందోహం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఎవరి వస్తువులకు వారే బాధ్యులని స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. వారు మాట్లాడుతూ, తేరు లాగే సమయంలో జన సందోహం ఎక్కువగా ఉండటం వల్ల జేబు దొంగలు జేబులో ఉన్నటువంటి సెల్ ఫోన్లు ఇతర విలువైన వస్తువులను దొంగలించే అవకాశం ఉన్నందున వాటిని తీసుకురాకపోవడమే ఉత్తమం అని తెలిపారు. ఒకవేళ తప్పనిసరి అయినట్లయితే వాడి యెడల జాగ్రత్త వహిస్తూ ఎవరు వస్తువులకు వారే బాధ్యత వహించగలరని ఆయన తెలిపారు. మహిళలు బంగారు వెండి ఆభరణాలు ధరించి రాకుండా ఉంటే మంచిదని, తప్పనిసరి అయినట్లయితే ఆ ఆబరణాలను కనబడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై వెంకటేశ్వర్లు ప్రజలను కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** శ్రీరంగాపురం గ్రామంలో తెలుగు వీధికి చెందిన మేకల కృష్ణయ్య మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మన ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మెగా రెడ్డి తక్షణమే స్పందించి మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏదుట్ల శీను, శివ, టైలర్ అంజి, పసుల బాబు ,వంశీ, నగరాల శంకర్,శ్రీహరి రాజ్, మిత్ర బృందం పాల్గొనడం జరిగింది.

## రాష్ట్రస్థాయి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి జిల్లా ఎస్టీ సెల్ నాయకులు



**పాలమూరు మేజర్‌న్యూస్:** హైదరాబాద్‌లోని గాంధీభవన్ లో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీప్ దాస్ మున్షీ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్రఆదివాసి కాంగ్రెస్ విభాగం పార్లమెంటరీ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆదివాసి కాంగ్రెస్ విభాగం రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి జిల్లా ఎస్టీ సెల్ విభాగం నాయకులు పాల్గొన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కార్యక్రమాలపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. సమావేశంలో మహబూబ్నగర్ ఎస్టీ సెల్ పార్లమెంట్ కోఆర్డినేటర్ లింగం నాయక్, నాగర్ కర్నూల్ కోఆర్డినేటర్ రఘు నాయక్, గద్వాల జిల్లా అధ్యక్షుడు శివ, మహబూబ్నగర్ పట్టణ అధ్యక్షుడు రవి నాయక్, కోఆర్డినేటర్ శ్రీహరి నాయక్, సలహాదారులు మోహన్ నాయక్ పాల్గొన్నారు.

## కారు బైక్ డి.. ఇద్దరికీ తీవ్ర గాయాలు






**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** కారు బైక్ ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి ఈ ఘటన మండల పరిధిలోని రాంపేట గ్రామంలోని 167 జాతీయ రహదారిపై చోటుచేసుకుంది గ్రామస్తుల పోలీసుల వివరాల ప్రకారం మండల పరిధిలోని వల్లభ్ రావ్ పల్లి గ్రామానికి చెందిన రామస్వామి వెంకటేష్ లు బైక్ పై వల్లబ్ రావు పల్లి నుండి మిడ్జిల్ కు వెళ్తున్నారు ఈ క్రమంలో రాజాపూర్ మండలం ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుదర్శన్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీశైలం దర్శనానికి కార్ లో వెళ్తుండగా రాణి పేట దగ్గర బైక్ ను ఢీకొట్టడంతో ప్రమాదవశాత్తు బైక్ పై ఉన్న ఇద్దరు తీవ్ర గాయపడ్డారు స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 అంబులెన్స్ లో మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మెరుగైన చికిత్స కోసం నిమ్స్ ఆస్పత్రికి తరలించారు అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆనంద్ తెలిపారు.

## కుష్టు వ్యాధి రహిత భారత్ లక్ష్యంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం



**నవాబ్‌పేట మేజర్ న్యూస్:** ఈనెల 11నుండి 24 వరకు అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి కుష్టు అనుమానిత మచ్చలను గుర్తించి కుష్టువ్యాధి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతాం అని జిల్లా లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జరీనా భాను అన్నారు.శనివారం రుద్రారం గ్రామంలో కుష్టువ్యాధిపై రోగులకు ఇచ్చే వైద్యం గురించి స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్‌చంద్రతో కలిసి పర్యవేక్షణ చేసారు.సర్వే ఎలా జరుగుతుందన్న విషయాన్ని ఎంఎల్ హెచ్పీ డాక్టర్ శ్రీజని అడిగి తెలుసుకున్నారు. అనుమానిత రోగులను పరీక్షించారు. డాక్టర్ జరీనా సర్వే చేసే వైద్య సిబ్బందికి, ప్రజలందరూ సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఎంఓలు డి శ్రీనివాస్,హనుమంతరావు సూపర్ వైజర్ కలమ్మ హెల్త్ అసిస్టెంట్ శరభలింగం వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు మమత లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## పట్టణములో పలుకూడలిలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యల తీసుకోవాలి

### - మున్సిపల్ చైర్మన్‌కి వినతి పత్రం



**గద్వాల మేజర్ న్యూస్ :** మున్సిపల్‌చైర్మన్ బిఎస్ కేశవ్ కి మర్యాద పూర్వకంగా కలిసిన పట్టణ 10 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీలో చేరిన పురపాలక చైర్ పర్సన్ బిఎస్ కేశవ్ కి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ ఇసాక్ తో కలసి శాలువాతో సత్కరించి సన్మానించిన 10 వార్డు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చాంద్ పాషా, ఖయ్యూం, ఖాజామ్యాక్సీ, పర్వేజ్, ఇలియాస్,బాబు ఉమర్ ,జుబేర్ ,దౌలత్, శ్రీను, ముజ్జు ,హనీఫ్. కేయం డి యూత్ , తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణములో ప్రజల సౌకరార్త్యం పలుకూడలిలో పబ్లిక్ టాయిలెట్స్ మునిసిపల్ తరపును%శీ%డి ఏర్పాటు చేసే విధంగా చర్యల తీసుకోవాలని దౌదర్ పల్లె రహమతుల్లా, చాంద్ పాషా వినతిపత్రం ఇవ్వడం జరిగినది.

## గుండాల బ్రహ్మోత్సవాల హుండీ రూ.2.54 వేలు



**వెల్దండ :** గుండాల గ్రామంలోని శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం ఆలయ అధికారులు, పూజారుల ఆధ్వర్యంలో హుండీ లెక్కించారు. ఈనెల 6 వ తేదీ నుండి 23 వ తేదీ వరకు నిర్వహించిన బ్రహ్మోత్సవాల హుండీ రూ.2లక్షల 54 వేల 900లు ఆదాయం వచ్చినట్లు దేవాలయ శాఖ ఇన్స్పెక్టర్ వీణాదరి, వేంకటేశ్వరమ్మ, ఈఓ ప్రసాద్, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు బాలస్వామి శర్మ, కృష్ణయ్య శర్మ, శివ, సంతోష్, నరహరి, సురేష్, నాయకులు పర్వత్ రెడ్డి. అంజయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి : ఎస్సై రామ్ లాల్



**నారాయణపేట (మద్దూరు) మేజర్ న్యూస్:** మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన బునేడు, దుప్పటి గట్టు గ్రామాలలో ఎస్సై రామ్ లాల్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు శనివారం సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎలక్షన్స్ సందర్భంగా ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజలకు భద్రతా, భరోసా కల్పించేందుకు కేంద్ర సాయిధ పోలీస్ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

**నారాయణపేట టౌన్ ,మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని పదో తరగతి పరీక్షా కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని గీతాంజలి హైస్కూల్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి పరీక్ష రాస్తున్న విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. శనివారం నాటి గణిత పరీక్షకు ఒక విద్యార్థి గైర్హాజరు అయ్యాడని ఆ కేంద్ర సి .ఎస్ కలెక్టర్‌కు తెలిపారు. పరీక్షా కేంద్రంపై ఫిర్యాదులు వస్తున్నాయని, పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మద్దూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. సెట్-1, సెట్-2 పేపర్ల వినియోగ%, అలాగే స్టాఫ్ డ్యూటీ అలాట్ మెంట్ ఎవరు చేస్తున్నారని అక్కడి సి .ఎస్ ను కలెక్టర్ ప్రశ్నించగా, ఏ రోజుకు ఆరోజు డీఈఓ కార్యాలయం నుంచి వచ్చే ఆదేశాల ప్రకారం స్టాఫ్ డ్యూటీని పరీక్షకు అరగంట ముందు డిప్ ద్వారా అలాట్ చేస్తున్నామని సిఎస్ కలెక్టర్‌కు వివరించారు. కేంద్రంలో సీ సీ కెమెరాల పనితీరును పరిశీలించిన కలెక్టర్ పరీక్షలు ముగిసే వరకు కేంద్రంలో రెగ్యులర్ ఫ్లయింగ్ స్క్వాడ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీనివాస్ కు సూచించారు. కలెక్టర్ వెంట డీఈవో అబ్దుల్ ఘని, మద్దూర్ ఎంపీడీవో జయ రాములు ఉన్నారు.

## వరంగల్ పార్లమెంటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానాన్ని పిడమర్తి రవికి కేటాయించాలి

### - మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ



**పాలమూరు మేజర్ న్యూస్ :** వరంగల్ పార్లమెంటు మరియు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానాన్ని మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు మాదిగ జాతి ముద్దుబిడ్డ పిడమర్తి రవికి కేటాయించాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డమీది గోపాలకృష్ణ జిల్లా అధ్యక్షులు బుర్ర సురేష్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాలు ఆవరణంలో వారు విలేకరుల సమావేశం లో మాట్లాడారు. పిడమర్తి రవి విద్యార్థి దశ నుండే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో పోరాటం చేశారని గుర్తు చేశారు. సమావేశంలో మాదిగ జేఏసీ ఉమ్మడి జిల్లా నాయకులు రామలింగం, దినేష్ ,వెంకట్ రాములు, కుమార్ పాల్గొన్నారు.

## ఆపద కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం



**దేవరకద్ర మేజర్ న్యూస్:** దేవరకద్ర మండలం బొల్లారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త రాములు అనారోగ్యంతో మరణించారు.ఈ విషయాన్ని తెలుసుకున్న సమాజ సేవకుడు కె. రాజశేఖర్ బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరణించిన రాములు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పేద కుటుంబానికి చెందిన రాములు అంత్యక్రియలు నిమిత్తం రాములు తల్లి వెంకటమ్మకు రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆపద కాలంలో ఆర్థిక సహాయం చేసి ఆదుకోవడం గొప్ప మానవత్వ దృక్పదమని ఈ సందర్భంగా ఆర్థిక సహాయంచేసిన కె.రాజశేఖర్‌కు పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగిరెడ్డి, నాయకులు జి. వెంకటయ్య, గోవుకతలయ్య, టి.ఆంజనేయులు, లాలు, చిన్న ఖాజ, పెద్దఖాజ, టి వెంకటయ్య, చిన్న కర్రన్న, అల్లిరాజు వడ్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని అర్బన్ గురుకుల పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. స్వయం పరిపాలన దినోత్సవం లో పాల్గొన్న విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు. కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ కలీం కాంట్రాక్టర్ రెగ్యులర్ టీచర్స్ తిరుపతయ్య ,ఈ. జయరాం గౌడ్, చెన్నయ్య, బాలస్వామి ,జ్యోతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ యువతకు దిక్సూచి భగత్ సింగ్

## - కవి జనజ్వాల








**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** దేశ విముక్తి కోసం ఉరికొయ్యను ముద్దాడి, ప్రాణాలను ఫణంగా పెట్టిన షాహిద్ భగత్ సింగ్ దేశ యువతకు దిక్సూచని కవి జన జ్వాల రాధాకృష్ణ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సెల్ సభ్యుడు గంధం నాగరాజు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ అన్నారు. వనపర్తి జిల్లా గ్రంథాలయంలో ఏఐ ఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. జనజ్వాల తదితరులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం బానిస సంకెళ్ల విముక్తి కోసం హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ ఆర్మీ సంస్థను స్థాపించి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన విప్లవ యువకెరటం భగత్ సింగ్ అని, దోపిడీ లేని సమ సమాజం కావాలని సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డారని, జైలు జీవితంలో కమ్యూనిస్టు రచనలు చదివి కులతత్వ, మతతత్వ చాందస భావాలకు వ్యతిరేకంగా అడుగులు వేశారని వారు తెలిపారు. నూనుగు మీసాల వయసులో దేశం కోసం ప్రాణాలర్పించి ఉరికొయ్యను ముద్దాడిన యువకిశోరుడు షాహిద్ భగత్ సింగ్ అని కొనియాడారు. భగత్ సింగ్ త్యాగం,పోరాటం, గుండె నిబ్బరం, పట్టుదల యువత అలవర్చుకోవాలన్నారు. దోపిడీ లేని సమాజం భగత్ సింగ్ కల అని అందుకు భిన్నంగా దేశంలో పాలన సాగుతుందన్నారు. పాలకులు దేశాన్ని సంపన్నులకు దోచిపెడుతు న్నారని ఆరోపించారు. నిరుద్యోగం పెరిగి యువతలో నిరాశ గూడు కట్టుకుందని, వాటి నుంచి బయటపడి పోరాడాలని అన్నారు. భగత్ సింగ్ చరిత్ర చదివితే యువతలో ఉత్తేజం వస్తుందన్నారు. ఆ స్ఫూర్తితో పోటీ పరీక్షలలో గెలవాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పదిమందికి స్టడీ ప్యాడ్ లను వితరణ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఏ ఐ వై ఎఫ్ ఏ ఐ టి సి నుంచి కార్యక్రమంలో పాల్గొన్న వారు పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు జే రమేష్, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జే నరేష్.నాయకులు ఎత్తం మహేష్ , ఎత్తం విష్ణు, కరుణాకర్, చెన్నకేశవులు, విష్ణు, గ్రంథాలయ కార్యదర్శి తేజ, యువత పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో నేడు భగత్ సింగ్ సుఖ్ దేవ్, రాజ్ గురు గారి వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో భగత్ సింగ్ సుఖ్ దేవ్,రాజ్ గురు చిత్రపటానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ భగత్ సింగ్ సుఖ్ దేవ్, రాజ్ గురు వర్ధంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణం అని, భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి చిన్న వయసులోనే ఉరికొయ్యను ముద్దాడిన మహనీయులు భగత్ సింగ్ అని అన్నారు. భారత మాతకు దాస్య విముక్తి కలిగించే పోరాటంలో తెల్లవాడి గుండెలను చీల్చి చెండాడిన వీర యోధులు భగత్ సింగ్ సుఖ్ దేవ్, రాజ్ గురు అని, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళు లు అర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ మండల్ ఇన్చార్జి సత్య శీలా రెడ్డి , అడ్వకేట్ బుచ్చన్న, రమేష్ గౌడ్ , తిరుపతి రెడ్డి , కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ , కాంగ్రెస్ నాయకులు ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సంగ్రామ దిశను మార్చిన దేశభక్తుడు భగత్ సింగ్

## - మండల కార్యదర్శి నందిపేట భాస్కర్

**తెలకపల్లి మేజర్‌న్యూస్:** స్వాతంత్ర సంగ్రామ దిశను మార్చిన యువ కిషోరం, దేశభక్తుడు భగత్ సింగ్ అని సిపిఎం మండల కార్యదర్శి నందిపేట భాస్కర్ అన్నారు. శనివారం భగత్ సింగ్ 93వ వర్ధంతిని మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23ఏళ్ల వయసులోనే దేశం కోసం ప్రాణాలు అర్పించిన దేశభక్తుడు విప్లవ వీరుడు భగత్ సింగ్, ఆయన సహచరులు రాజగురు, సుఖదేవ్‌లు అని అన్నారు. యువత వారి స్ఫూర్తితో దేశంలో మతోన్మాద శక్తులను, వివక్షతను రూపుమాపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు నరేష్ శివ సిఐటియు జిల్లా మండల నాయకులు ఏం విజయ్ గౌడ్, మహేష్, గ్రామపంచాయతీ కార్మికులు లక్ష్మయ్య బాబు బక్కయ్య హమాలి యూనియన్ తిరుపతయ్య బాలస్వామి బాలయ్య గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**పానగల్ (మేజర్ న్యూస్ ):** మండల పరిధిలోని తెల్ల రాళ్లపల్లి తండాలో తెలంగాణ గిరిజన సంఘం, ఐద్వ మహిళా సంఘం, యువజన సంఘాల ఆధ్వర్యంలో సంయుక్తంగా భగత్ సింగ్ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాల్య నాయక్ మాట్లాడుతూ భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని, మతోన్మాదం పై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శాంతమ్మ, ఐద్వ మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు చిట్టెమ్మ, యువజన సంఘం సోమ్లా నాయక్, రైతు సంఘం నాయకులు బాబు నాయక్, యువజన నాయకులు ఆనంద్ కుమార్, సోమ్లా నాయక్, భాష నాయక్, తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో శనివారం సిఐటియు ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు పానగల్ మండల కన్వీనర్ సూర్యవంశం రాము వసతి గృహం విద్యార్థులతో కలిసి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి గనులు అర్పించారు. భగత్ సింగ్ ఆశయాకు అనుగుణంగా విద్యార్థులు,యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల్. మహేష్ శివరాజు. విద్యార్థులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ విగ్రహ ప్రతిష్ట కు స్థలాన్ని కేటాయించాలని వినతి : వనపర్తి హిందూ వాహిని

**వనపర్తి న్యూ టౌన్, మేజర్ న్యూస్:** వనపర్తి పట్టణ కేంద్రం లో దేశం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్,రాజ్ గురూ, సుఖదేవ్ లాంటి మహనీయుల విగ్రహాలు ఏర్పాటు కోసం ప్రభుత్వం తరుపున స్థలాన్ని కేటాయించాలని హిందూ వాహిని ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి కీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. శనివారం స్థలం కేటాయింపు కొరకు వినతి పత్రం ఇవ్వగా, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ వాహిని కార్యకర్తలు ఇలాంటి మహెూన్నత కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆయన సూచించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను గుర్తు తెచ్చుకొని, ప్రతి ఒక్క యువత వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. తొందర్లోనే స్థలాన్ని కేటాయిస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని జిల్లా కన్వీనర్ అరుణ్, పట్టణ పట్టణ కన్వీనర్ నంద యాదవ్ వినయ్, మూర్తి, నిలెష్, భరత్, తదితర హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధ్యయనం విద్యార్థి యువతను సంక్రమ మార్గంలో నడిపిస్తుంది

## - డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ%శీ% సైదులు

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** మాదక ద్రవ్యాలు మత్తును వదిలి యువత జీవితాలలో విజయాలు సాధించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు వర్ధ%శీ% సైదులు యువతకు పిలుపునిచ్చారు. స్థానిక పట్టణంలోని ప్రెస్ క్లబ్ ఆవరణంలో పట్టణ అధ్యక్షుడు మహేష్ అధ్యక్షతన భగత్ సింగ్ 93వ వర్ధంతినీ ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జరిగిన సభలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వర్ధ%శీ% సైదులు మాట్లాడుతూ నేటి యువత మొత్తం పెడదారులు పట్టి యువత మొత్తం డ్రగ్స్ గంజాయి మద్యం బానిసై జీవితాలను ఆగం చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు తక్షణమే యువత చెడు వ్యసనాల మత్తును వీడి సక్రమమైన జీవితంలోకి రావాలని యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని తక్షణమే వాటిని ఆచరణలోకి తీసుకొని విజయాలు సాధించాలని ఆయన యువతకు సూచించారు అదేవిధంగా యువతీ యువకులు విద్యార్థులు నేటి సమాజంలో జరుగుతున్న అసమానతులపై అధ్యయనం చేయాల్సిన అవసరం నేటి యువతపై ఉందని తెలిపారు భగత్ సింగ్ కి భారతరత్న అవార్డు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు చిన్న వయసులో బ్రిటిష్ సామ్రాజ నీ గడగడలాడిచ్చిన యువకిశోరమని భగత్సింగ్ ని కొనియాడారు. భగత్ సింగ్ మరణించి నేటికీ 93 సంవత్సరాలు అవుతున్న వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే దానికోసం డివైఎఫ్ఐ నిరంతరం కృషిచేస్తుందని భగత్ సింగ్ స్ఫూర్తితో యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పైన అనేక పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో సిఐటియు మండల్ నాయకులు ఎస్ మల్లేష్ గారు డివైఎఫ్ఐ ఉపాధ్యక్షులు శివ బాతుక మహేష్ వినోద్ సాయిబాబు పృధ్వి యువకులు రాజు రాకేష్ తరుణ్ సాయి అయూబ్ పాల్గొన్నారు. అభినందనలతో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ%శీ%సైదులు

# ప్రభుత్వ డైట్ కళాశాలలో ఓటర్ ప్రతిజ్ఞ చేసిన ఛాత్రోపాధ్యాయులు



**పాలమూరు మేజర్‌న్యూస్:** స్వీప్ ఆక్టివిటీస్ మరియు ఓటర్ చైతన్య కార్యక్రమాల్లో భాగంగా మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థకు చెందిన ఛాత్రోపాధ్యాయులు మానవహారం మరియు ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. డైట్ కళాశాల ఆధ్యాపకులు డాక్టర్ లియాకత్ అలీ, రామకృష్ణారావు భాస్కరయ్య రామకృష్ణ రఫియా ఆయేషా సుల్తానా సుధాకర్ రెడ్డి విశ్వనాథ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ భాషల్లో ఓటర్ ప్రతిజ్ఞ చేయగా ఓటర్ చైతన్యంపై తల్లిదండ్రులు బంధువులు మిత్రులకు ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్పాలని విద్యార్థులకు సూచించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీ లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సత్యనారాయణ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు.ఆయన సతీమణి నందినికి రూ:3,50,000 రూపా యల చెక్‌ను శనివారం పియు ఉపకులపతి లక్ష్మి కాంత్ రాథోడ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వెంకటే శ్వర్లు, సూపరింటెండెంట్ రవీందర్ లు అందజేశా రు. గతంలో ఎవ్వరైనా నాన్ టీచింగ్ సిబ్బంది అకాల మరణం చెందితే ఒక లక్ష రూపాయలు ఎక్స్గ్రేషియా ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ ఎక్స్ గ్రేషియాను ఒక లక్ష నుంచి రూ:3,50,000లకు ఈసీ అనుమతి తో ప్రభుత్వ ఆదేశాల అనుగుణంగా పెంచినందుకు ఉపకులపతి లక్ష్మి కాంత్ రాథోడ్ కు ఈసీ మెంబెర్స్, అధికారులకు నాన్ టీచింగ్ సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు ఫీజు చెల్లించలేదని విద్యార్థులకు పరీక్షలకు దూరం పెట్టిన పాఠశాల యాజమాన్యం

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న చాణక్య ట్యాలెంట్ పాఠశాల విద్యార్థులు ఫీజు చెల్లించలేదని యాజమాన్యం ఫీజు చెల్లించని విద్యార్థులను పరీక్షలకు దూరం పెట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఫీజు చెల్లించిన వారికి మాత్రమే పరీక్షకు అనుమతి ఇవ్వడంతో మిగతా విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురికావడంతో పాటు వారి తల్లిదండ్రులకు చెప్పి భావోద్వేగానికి లోనయినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు మీడియా దృష్టికి తీసుకు వచ్చారు.మద్యతరగతి కుటుంబాలు ఒకానొక సందర్భంలో డబ్బులు అందక ఎంతో ఇబ్బందికి గురి అవుతున్నామని తమ పరిస్థితిని బట్టి పాఠశాల యాజమాన్యం ఇలా విద్యార్థులపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడితే ఎలా అని ఆవేదన చెందుతున్నారు.ఇప్పుడు కాకున్నా ఎప్పుడైనా ఉన్నప్పుడు ఫీజు చెల్లించి తీరుతామని విద్యార్థులపై ఇలాంటి వివక్ష లేకుండా సమానంగా చదువు క్రమశిక్షణ నేర్పాలని కోరుతున్నారు.ప్రైవేటు పాఠశాల యాజమాన్యం విద్యార్థులపై ఇలాంటి వివక్ష మానుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు.

## విద్యుత్ అంతరాయం

**నారాయణపేట టౌన్, మేజర్‌న్యూస్:** నారాయణపేట మండలం కోటకోండ లో ఉన్న ఉపవిద్యుత్ కేంద్రం లో ఆదివారం ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు బండగోండ మరియు బోమన్ పాడ్ అలాగే మధ్యాహ్నం రెండు గంటల నుండి ఐదు గంటల వరకు కోటకొండ మరియు తిర్మాలాపూర్ ఫీడర్ల తీగలవెంబడి ఉన్న చెట్ల కోమ్మలను తోలగించే పని ఉన్నందున విద్యుత్ అంతరాయం ఉంటుందని గ్రామీణ ఏఈ సాయినాథ్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని కోరారు.

## అరుణమ్మ వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

### - కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి



**పాలమూరు మేజర్‌న్యూస్:** పూటకో పార్టీ మారుతూ వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్నా అరుణమ్మ వ్యక్తిగత రాజకీయ విమర్శలు మానుకోవాలని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చెల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. శనివారం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బిక్షతో మంత్రి పదవులు అనుభవించిన బిజెపి నాయకురాలు డీకే అరుణమ్మ కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. తాను 2006 నుండి ఏఐసీసీ మెంబర్గా పనిచేస్తూ నమ్మిన సిద్ధాంతం నమ్ముకున్న ప్రజలు కార్యకర్తల కోసం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నానని గుర్తు చేశారు. మైనింగ్, సాండ్, ల్యాండ్ , క్రషర్,వైన్ మాఫియా చేసేందుకే డీకే అరుణ బిజెపి నుండి పోటీ చేస్తుందని తీవ్రస్థాయిలో విమర్శించారు. మంత్రిగా ఉన్నప్పటికీ ధన్వాడ పెద్ద చెరువుకు నీళ్లు వచ్చే అవకాశం ఉన్న చేయలేదని, నడిగడ్డను నష్టం చేసే అప్పర్భద్ర పెంపును అడ్డుకోలేదని, ఆర్డీఎస్ నీటి కేటాయింపులపై నోరు ఎత్త ఎత్తకుండా కొల్లు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. లోకల్ నాన్ లోకల్ విషయంలో తాను బహిరంగ చర్చకు సిద్ధమని, ఇప్పటికైనా దిగజారుడు విమర్శలు మానుకోవాలని సూచించారు. సమావేశంలో టి పి సి సి కార్యదర్శి వినోద్ కుమార్, నాయకులు జహీర్ అక్తర్, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఎంపీపీ విజయ



**వెల్దండ :** మండల ఎంపీపీ విజయ జైపాల్ నాయక్ శనివారం కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సంజీవ్ యాదవ్. మాజి ఎంపిపి జయ ప్రకాష్, జంగయ్య యాదవ్ అధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎంపీపీ విజయ జైపాల్ నాయక్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే వెల్దండ వైస్ ఎంపిపి శాంతి భర్త గోపాల్ నాయక్ సైతం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి గెలుపుకు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ , మాజి సర్పంచ్ వెంకటమ్మ , కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, రామ్ కోటి, నిజం తదితరులు పాల్గొన్నారు.

# దళారీ వ్యవస్థకు అడ్డగా కల్వకుర్తి మార్కెట్ యార్డ్

**- అన్ని అక్రమాలే చోద్యం చూస్తున్న అధికారులు - నష్టపోతున్న రైతులు - పట్టించుకోని ఉన్నతాధికారులు**




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు దళారీ వ్యవస్థకు అడ్డగా మారిందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇటీవల వంగూరు మండలానికి చెందిన రైతు అంజయ్యకు శ్రీ వెంకటేశ్వర కమిషన్ ఏజెంట్ 14 బస్తాల వేరుశనగ ధాన్యాన్ని మాయం చేశారని, మార్కెట్ యార్డులో రైతు ఫిర్యాదు చేసిన విషయం అందరికీ తెలిసిందే, ఈ విషయంపై గత నాలుగు రోజుల క్రితం డిఎంఓ బాలమణి కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను సందర్శించడం జరిగింది, రైతు ను మోసం చేసిన కమిషన్ ఏజెంట్ పై చర్యలు తీసుకోవాలని, రైతుకు న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేశారు, రైతుకు ఇవ్వాల్సిన డబ్బులను వెంటనే కమిషన్ ఏజెంట్ ఇవ్వాలని ఆదేశించడం జరిగింది, అదేవిధంగా మార్కెట్ యార్డులో సాదా చిట్టీలు రైతులకు ఇవ్వకూడదని, తక్ పట్టీలు ఇవ్వాలని సూచించడం జరిగింది, మార్కెట్ యార్డులో ధరల పట్టిక అనంతరం మైక్ లో అనౌన్స్ చేయాలని చెప్పిన విషయం తెలిసిందే, ఇప్పటివరకు ఏ ఒక్కటి కూడా కల్వకుర్తి మార్కెట్ అధికారులు పాటించకపోవడం శోచనీయం, రైతుకు ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇవ్వకుండా కాలయాపన చేయడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శంగా చెప్పవచ్చు, 24 గంటల్లో కమిషన్ ఏజెంట్ పై చర్యలు తీసుకుంటానని మార్కెట్ కార్యదర్శి చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుందని రైతులు వాపోతున్నారు, మార్కెట్ యార్డులో కమిషన్ ఏజెంట్లు ఆడిందే ఆటగా పాడిందే పాటగా వ్యవహరిస్తున్నట్లు రైతులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు, అధికారులు కమిషన్ ఏజెంట్లు, కుమ్మక్కై రైతులను నట్టేట ముంచేస్తున్నారని రైతులు వాపోతున్నారు, జిల్లా అధికారుల ఆదేశాలను కూడా పెడచెవున పెడుతున్న కల్వకుర్తి వ్యవసాయ అధికారుల తీరు పట్ల సర్వత్ర విమర్శలు గుప్పిస్తున్నాయి, మార్కెట్ యార్డులో రైతులకు అరకొర వసతులు కల్పిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి, మార్కెట్ యార్డులో ఉన్న అధికారులు, సిబ్బందిపై ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు, ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి వ్యవసాయ మార్కెట్లో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## అధికారులు ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ జి రవి నాయక్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఊప ఎన్నిక పోలింగ్ నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారులు(పి. ఓ),సహాయ ప్రిసైడింగ్ అధికారులు( ఏ.పి.ఓ)లు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు విధులు నిర్వహించాలని రిటర్నింగ్ అధికారి,మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఈ నెల 28 న జరగనున్న మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసన మండలి ఉప ఎన్నిక నిర్వహణకు నియమించిన పి. ఓ.లు, ఏ.పి. ఓ లకు జిల్లా స్థాయిలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి. ఓ., ఏ.పి. ఓ లు ఎన్నికల నియమ నిబంధనల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఎం.ఎల్.సి ఊప ఎన్నిక విజయవంతంగా నిర్వహించాలని కోరారు. పోలింగ్ సందర్భంగా నిర్వహించ నున్న అన్ని విషయాలపై శిక్షణ ద్వారా తెలుసు కోవాలని అన్నారు. ఎం.ఎల్.సి.ఊప ఎన్నిక ఈ.వి.యం. ల ద్వారా కాకుండా ప్రాధాన్యత ఓటింగ్ బ్యాలెట్ విధానం ద్వారా నిర్వహిస్తున్నందున పి.ఓ., ఏ.పి.ఓ లు బ్యాలెట్ బాక్స్ లు ఓపెన్ చేయడం, మూసివేయడం, సీలింగ్ చేసే పద్ధతిని గురించి తెలుసుకోవాలని అన్నారు.బ్యాలెట్ పేపర్ ఎలా మడత పెట్టాలి, సంతకం ఎక్కడ ,ఎలా పెట్టాలి అంశాలపై జాగ్రత్త వహించాలన్నారు. పోలింగ్ రోజు బాధ్యతగా ఎక్కడ లోపాలు లేకుండా బాధ్యత లు నిర్వర్తించాలని అన్నారు. పోలింగ్ డే రోజు పోలింగ్ కేంద్రం లోపలకి ఒకేసారి ఎక్కువ మందిని అనుమతించకుండా నలుగురు ఓటర్లు ను మాత్రమే లోపలికి పంపించాలన్నారు.బ్యాలెట్ బాక్స్ లోపల నియోజకవర్గం, పోలింగ్ స్టేషన్, పోలింగ్ తేదీ వివరాలను కలిగి ఉన్న చిరునామా ట్యాగ్‌ను ఉంచడంతోపాటు ఒక లేబుల్‌ను, బ్యాలెట్ బాక్స్ వివరాలు, బ్యాలెట్ పెట్టె యొక్క క్రమ సంఖ్య వంటి విషయంలో చాలా జాగ్రత్త వహించాలని తెలిపారు. బ్యాలెట్ బాక్స్ ఖాళీగా ఉందని అభ్యర్థులకు వారి ఏజెంట్లకు చూపించిన తర్వాత పోలింగ్ కోసం బ్యాలెట్ పెట్టెను సిద్ధం చేయడం ,అభ్యర్థులు, ఏజెంట్లు సమక్షం లో బ్యాలెట్ పెట్టెను పోలింగ్ స్టేషన్‌లో ఏర్పాటు చేయాలన్నారు. ఓటరు ఎపిక్ కార్డ్ లేదా స్థానిక సంస్థల గుర్తింపు కార్డ్ , ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 12 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని చూపించిన అనుమతించాలని, పోలింగ్ బూత్ ఏజెంట్ ఆ నియోజకవర్గంలోని ఓటరు అయి ఉండాలని,పి. ఓ .లు, ఏ.పి. ఓ.లు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని ఊప ఎన్నికను సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. మాస్టర్ ట్రైనర్ పరమేశ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి శిక్షణ నిర్వహించి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు, వనపర్తి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్, ఎం.నగేష్, నారాయణపేట, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, మహబూబ్ నగర్ డి.అర్.ఓ కె. వి. వి రవికుమార్, అర్.డి. ఓ నవీన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నోటు పుస్తకాల పంపిణీ





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని వివిధ సందర్భాలలో కలవడానికి వచ్చినవారు బొకేలు శాలువాల కు బదులుగా ఇచ్చిన నోటు పుస్తకాలను, పెన్నులను ఎమ్మెల్యే ఆదేశానుసారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది జిల్లా కేంద్రంలోని షాషాబ్ గుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, పాత దావఖాన ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చదువుతున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను శనివారం పంపిణీ చేయడం జరిగింది. క్యాంపు కార్యాలయ సిబ్బంది అనిల్, భరత్, అమర్నాథ్ రెడ్డి, రాజశేఖర్, కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు జమీర్ పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456, 9440126456